## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త.**

బి.కొత్తకోట మండలం కు చెందిన రైతు జి. రెడ్డప్ప నాయుడు (45) అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మంగళవారం సాయంత్రం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని బడి కాయల పల్లె పంచాయతీ జింకలదాట్ల పల్లికి గాలివీటి నరసింహులు నాయుని కుమారుడైన రెడ్డప్ప నాయుడు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే, ఇటీవల టమోటా పంటలకు సరైన ధర లేకపోవడం, కొనుగోలు చేసిన పాడి ఆవులు సరిగా పాలు ఇవ్వకపోవడం, గతంలో కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పులు పెరిగి పోవడంతో ఆయన తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. సుమారు 7 లక్షల రూపాయలకు పైగా అప్పులు పేరుకుపోవడంతో వాటిని ఎలా తీర్చాలో తెలియక సతమతమయ్యాడు. దీనికి తోడు, రుణదాతల నుంచి ఒత్తిడి పెరగడంతో జీవితంపై విరక్తి చెందిన రెడ్డప్ప నాయుడు, ఊరికి సమీపంలోని తన తోటలో చెట్టుకు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా, వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం కోసం మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జీవన్ గంగానాథ్ బాబు తెలిపారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోతున్న నేపథ్యంలో రైతులు ఇలాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని పలువురు కోరుతున్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 30 ఏప్రిల్ 2025


## ఎంఎస్‌కే, వీఓఏ, ఆశా, ఏఎన్ఎంలతో సమావేశం

**కలికిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

కలికిరి మండలం ఎంఆర్సీ భవనం నందు సమ్మర్ క్యాంప్ కిషోరి వికాసం కార్యక్రమం గురించి ఎంఎస్‌కే వీఓఏ, ఆశా, ఏఎన్ఎం, ఏడబ్ల్యూటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమ్మర్ క్యాంప్ కిషోరి వికాసం 15-18 సంవత్సరాల లోపు బాలికలకు బడి మానేసిన ఇంటి వద్ద ఉన్నా, కాలేజీలకు వెళ్లే వారికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో ఎ.భారతి తెలిపారు. బాలికలను రక్షించడం, సాధికారత కల్పించడం, అభివృద్ధి చేయడం, లింగ అసమానతలను పరిష్కరించడం బాల్య వివాహాలను నిరోధడం, వారు గౌరవంగా స్వేచ్ఛతో జీవనాన్ని గడపడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో భారతితో పాటు సూపర్‌వైజర్లు అరుంధతి, రెడ్డి సర్తాజ్, మండలంలోని ఏఎన్ఎంలు, ఎంఎస్‌కే, ఆశా, ఏడబ్ల్యూటీ, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన సాగుతో.. రైతుకు ఆర్థిక పరిపుష్టి..!!

### "కడప ఉద్యాన సమ్మేళనం"లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. హార్టికల్చర్ హబ్‌గా వైఎస్ఆర్ కడప జిల్లాను తీర్చిదిద్దుతాం








**కడప, ఏప్రిల్ 29 : ప్రభాతవార్త :**

ఉద్యాన పంటల సాగుతో.. రైతులకు తక్కువ ఖర్చుతో.. అధిక లాభాలతో పాటు ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. జిల్లా రైతులను ఉద్యాన సాగులో ప్రోత్సాహం కల్పించే దిశగా మంగళవారం ఊటుకురులోని మాధవి కన్వెన్షనల్ హాల్‌లో జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ధ్యక్షతన "కడప ఉద్యాన సమ్మేళనం" (కడప హార్టికల్చర్ కాంక్లేవ్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తోపాటు జేసీ అదితిసింగ్, కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు ఎమ్మెల్యేలు డా. ఆర్. మాధవి రెడ్డి, సి.ఆదినారాయణ రెడ్డి, ఎన్. వరదరాజుల రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్ లు హాజరు కాగా ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో డా. జి. శేఖర్ బాబు, రాష్ట్ర హార్టికల్చర్ సెరికల్చర్ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు, తిరుపతి నిమ్మ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. మధుమతి, అనంతరాజుపేట డా.వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల హెచ్ఓడి ప్రొఫెసర్లు డా. శివప్రసాద్, డా. రాజానాయక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా జివిఎలో 45 శాతం వాటా ఒక్క ఉద్యాన ఉత్పతులు ద్వారా వస్తోందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిఎస్‌డిపిలో జిల్లా వాటా శాతాన్ని పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, జిల్లాలు ఎంత మేర ఎక్కడ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ప్రణాళికను రూపొందించారని తెలిపారు. ఆ ప్రక్రియలో జిల్లాలో 4 గ్రోత్ ఇంజన్స్‌ను గుర్తించామన్నారు. జిల్లాలో రాబోయే 5 సంవత్సరాల్లో 15 అభివృద్ధి చేయొచ్చన్నారు. జిల్లాలో ప్రధానంగా అరటి, చీనీ, పసుపు, ఉల్లిగడ్డ మొదలైన ప్రధాన పంటలను జిల్లా ఉద్యాన గ్రోత్ ఇంజన్స్‌గా గుర్తించామన్నారు. ఈ ప్రధాన పంటలను రాష్ట్ర, దేశస్థాయితో పాటు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదే ఉద్దేశ్యంతో కడపలో జాతీయస్థాయి కాంక్లేవ్‌ని ఏర్పాటు చేశామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎకరాకు 69 టన్నుల మేర అరటి పంట ఉత్పత్తి జరుగుతుంటే మన కడప జిల్లాలో మాత్రమే ఎకరాకు 66 టన్నుల వరకు దిగుబడిని అందుకుంటున్నామన్నారు. మన జిల్లాలో పండిన అరటి పంటకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు, ఆదరణ లభిస్తోందంటే.. ఈ విషయం మన జిల్లాకే గర్వకారణం అన్నారు. "కడప ఉద్యాన సమ్మేళనం" వేదిక ద్వారా చాలా ముఖ్యమైన అంశాలను, రైతుల ప్రాథమిక అవసరాలు, సమస్యలు, సందేహాలపై శాస్త్రవేత్తలు, ప్రెసిషన్ అగ్రికల్చర్‌లో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకురావడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం వ్యవసాయ ఉద్యాన రంగంలో గత 10 సంవత్సరాలతో పోల్చుకుంటే మూడు రెట్లు ఉత్పాదకతలో విజయం సాధించామని చెప్పవచ్చున్నారు. పండించిన మంచి పంటకు సరైన ధరను పొందలేకపోతున్నాం అన్న అంశాలపై కూడా మార్కెటింగ్ నిపుణులతో చర్చించడం, సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పాదక విలువను కూడా పెంచే అధునాతన ఆద్దతులను తెలుసుకునే అవకాశం ఇక్కడ దొరుకుతోందన్నారు.

సోలార్ కోల్డ్ స్టోరేజ్ ద్వారా అతి తక్కువ ధరతో, తక్కువ నిర్వహణ వ్యయంతో అధునాతన సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకోసం ప్రతి రైతు ఆలోచనా విధానంలో మార్పు రావాలి అన్నారు. ఇప్పటికే ఈ జనరేషన్ లో రైతు కేవలం సాగుచేసే సాగుదారు మాత్రమే కాదని ప్రతి రైతు క్షేత్ర స్థాయిలో ఒక పరిశోధకుడిగా ఎనీ టైం మనీ ఫార్మింగ్ అనేది. మోనో క్రాపింగ్ విధానాన్ని వదిలి మల్టీ క్రాప్ సాగి మక్కువ చూపాలన్నారు. రైతుకు 365 రోజులూ ఆదయాన్నిచ్చే వ్యవసాయ, ఉద్యాన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. లేటెస్ట్ టెక్నాలజికల్ డెవలప్‌మెంట్, ప్రీ హార్వెస్ట్, హార్వెస్ట్, పోస్ట్ హార్వెస్ట్ ఈ మూడు స్థాయిలో కూడా చివరి వరకు టైఅప్ చేయమని ముఖ్యమంత్రి చెప్పారని, ప్రతి దాంట్లో ప్రొడక్ట్ ఫర్ఫెక్షన్ తీసుకోవచ్చని, గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లాలంటే నాణ్యత అవసరమన్నారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో అనేక కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయని, అందులో పలు రకాల పరస్పర అవగాహన ఒప్పందాలు (ఎంఓయులు) తీసుకుంటున్నామన్నారు. కడప జిల్లా ఉద్యాన ఉత్పత్తులను బ్రాండింగ్ చేయడం, ప్రచారం కల్పించడం, కోల్డ్ స్టోరేజ్‌లు, ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటు లాంటి మోలిక సదుపాయాలు కల్పించడం, మార్కెట్లో పోటీతత్వం పెంచడం, రైతులకు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో అవగాహన పెంపొందించడం, రెండింతలు ఆదాయం రైతుకు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కడప జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేయాలన్నారు. అరటి ఉత్పత్తిలో దేశంలోనే దేశంలోనే జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు.

ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు మాట్లాడుతూ.. ఉద్యాన పంటలకు అన్ని వనరులు పుష్కలంగా ఉన్న కడపలో ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కడప జిల్లా హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చెందుతోందన్నారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీని తీసుకువచ్చిందని, అందులో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ఆకర్షణీయమైన ప్రోత్సాహాలను ప్రకటించిందన్నారు. డీహైడ్రేషన్ యూనిట్లను ఎన్ని యూనిట్లైనా మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర హార్టికల్చర్ సెరికల్చర్ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ రైతు సోదరులు కూడా గ్రోత్ వాల్యూ ఎడిషన్ ( జీవీఏ) గురించి తెలుసుకోవాలన్నారు. జిఎస్టి గ్రోత్ పెరగడానికి రాబోయే 10 15 సంవత్సరాలలో వ్యవసాయం, ఫిషరీస్, అనిమల్ హస్బండ్రీ, సిరికల్చర్, ఉద్యాన శాఖ లాంటి అనుబంధ సంస్థలు చాలా అవసరం అన్నారు. ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే ఉద్యాన పంటలను సాగుచేసే రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి మారాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ప్రకృతి వ్యవసాయాన్ని 40 శాతం అమలు చేయాలని చూస్తున్నారని, రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులు ఈ ఏడాదిలో ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకు రావాలన్నదే లక్ష్యమన్నారు.




కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు అపారమైన అవకాశాలు, సదుపాయాలు ఉన్నాయని, అందుకు సంబంధించిన ఉత్పత్తుల నిల్వకు అవసరమైన శీతల గిడ్డంగుల నిర్మాణం ఆవశ్యకత ఎంతైనా అవసరం అన్నారు.




జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ కడప ఉద్యాన సమ్మేళనం ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కలెక్టర్‌కి, వారి యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది ఈ సమ్మేళనాన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కడప ఉద్యాన సమ్మేళనం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలని కోరుకుంటున్నామని, ఇందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు.




ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ఉద్యాన రంగంలో కొన్ని సవాళ్లు ఉన్నాయని, పోస్ట్ హార్వెస్ట్ లో ఆ నష్టాలు 10 15 శాతం ఉన్నాయని, ఆ నష్టాలను ఎంత తగ్గించగలిగితే రైతులకు అంత ఆదాయం పెంచగలుగుతామన్నారు. పంటల ఉత్పాదకత పెంచాలని అదే సమయంలో నాణ్యత ప్రధానంగా ఉండేలా చూడాలని, కడప బ్రాండ్ ఏర్పాటు చేయాలన్నారు.




మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడంలో ఉద్యన శాఖ పాత్ర ఎంతో కీలకం అని పేర్కొన్నారు. మన కడప జిల్లాలో పండిన బనాన విదేశాల్లో అత్యంత ప్రాచుర్యం పొందుతోందంటే.. జిల్లాలో ఉద్యాన శాఖ అధికారులు కృషీ ఫలితమే అన్నారు. కాదు స్టోరేజీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన ఎంతో అవసరం ఉందన్నారు.

నిమ్మ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. మధుమతి మాట్లాడుతూ జిల్లాలో వాటర్ రిసోర్స్ ఎంతో అనుకూలంగా ఆశాజనకంగా ఉన్నాయని.. అన్ని రకాల పంటలు మన రాష్ట్రంలో పండిస్తున్నాం అంటే గర్వకారణం అన్నారు. అగ్రికల్చర్, హార్టీ కల్చర్ రంగంలో మిగతా రాష్ట్రాలకు మన రాష్ట్రం.. ఆదర్శనీయం అన్నారు. సువిశాలమైన సముద్ర తీర ప్రాంతం ఉన్న మన రాష్ట్రం ఉత్పత్తుల ఎగుమతులకు అనువైన ప్రాంతం అన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం ఉద్యన పంటలకు ఏపట్టింది పేరుగా పరిఢవిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇండస్ట్రీ డెవెలప్మెంట్ పాలసీలు.. నూతన ఎంటర్ప్రెన్యూర్స్ కి ఎంతో అనుకూలంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఎన్నో రాయితీలు కల్పించడం రాష్ట్ర రైతుల అదృష్టం అన్నారు. ఎఫ్.పి.ఓ. కలిసి కట్టుగా ముందుకొస్తే దాదాపు 3 కోట్ల మేర విలువైన వ్యాల్యూ చెంజింగ్ యూనిట్లను స్థాపించవచ్చున్నారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి సుభాషిణి మాట్లాడుతూ ఇక్కడ ఉద్యాన పంటల సాగుకు విపరీతమైన అవకాశం, అనుకులతలను దృష్టిలో ఉంచుకుని వైఎస్ఆర్ కడప జిల్లాను హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో పండిస్తున్న అరటి, మామిడి, చీనీ తదితర పంటలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయన్నారు. జిల్లాలో 64,288 హెక్టార్ల విస్తీర్ణంలో ఉద్యాన పంటలు సాగు అవుతున్నాయన్నారు. 14,91,154 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పాదకత ఉందన్నారు. అందులో పండ్ల తోటలు 42,699 హెక్టార్లలో 11,71,865 మెట్రిక్ టన్నులు, కూరగాయలు 12,165 హెక్టార్లలో 2,84,853 మెట్రిక్ టన్నులు, సుగంధ ద్రవ్యాలు 7,532 హెక్టార్లలో 18,552 మెట్రిక్ టన్నులు, పువ్వులు 1,890 హెక్టార్లలో 15,884 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని చేయడం జరుగుతోందన్నారు. కాగా ఉద్యాన పంటల సాగులో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా చెన్నూరులో సహజ పద్ధతుల్లో పసుపు సాగు చేస్తున్న చెన్నూరుకు చెందిన ఆదర్శ రైతు కె. బాలచంద్ర, బహుళ ఆపంటల సాగు చేస్తున్న కామనూరుకు చెందిన ఆదర్శ రైతు ఎన్. రాఘవరెడ్డి లను ముఖ్య అతిథులు సత్కరించారు.

అంతకుముందు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉద్యాన శాఖకు సంబంధించి ఆ స్టాళ్లను ముఖ్య అతిథులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిడి సుభాషిణి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వర రావు, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, హార్టికల్చర్ అధికారి జ్యోతిర్మయి, మార్కెటింగ్, ఉద్యాన, సంబందిత అధికారులు, రైతులు, శాస్త్ర వేత్తలు, ఉద్యాన కళాశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి..

**ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**



జిల్లాలో మే 4న నీట్ యూజీ 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాలు లో నీట్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై... నీట్ యూజీ అధికారులు, విద్యా శాఖా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రొద్దుటూరులో రెండు పరీక్ష కేంద్రాలు, కడప జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 2428 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుబడ్డ భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను సూపరింటెండెంట్లు, పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ ,కడప కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ నీట్ సిటీ కోఆర్డినేటర్ మునిష్ మీనా, నీట్ ప్రొద్దుటూరు సిటీ కోఆర్డినేటర్ గంగయ్య, నీట్ యూజీ నోడల్ అధికారులు, ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులు, ,ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్‌కు చట్ట పరమైన శిక్షలు

**బద్వేలు లీగల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

భారత్‌లో ఆన్‌లైన్ గేమింగ్ ఇండస్ట్రీ ప్రతి సంవత్సరము గణనీయమైన వృద్ధి రేటును నమోదు చేస్తోందని 2023-24 సంవత్సరానికి 23 శాతం పెరిగి 3.8 బిలియన్ డాలర్లకు చేరుకుందని బిజినెస్ స్టాండర్డ్ ఇటీవల ఓ కథనంలో వెల్లడించింది. మన దేశంలో అప్పటి బ్రిటీష్ పాలకులు 1867 లో ది పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్ అనగా భారత జూద చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగినది. కానీ ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ ఈ చట్ట పరిధిలో లేవు. 2000 సంవత్సరంలో వచ్చిన ఐటి చట్టం సైబర్ నేరాలను అడ్డుకుంటున్నప్పటికీ ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించలేదు. స్లో పాయిజన్ లాంటి బెట్టింగ్ యాప్స్ ద్వారా లీగల్, ఇల్లీగల్‌గా జరిగే దోపిడీని ఆపాలంటే దేశం అంతటా ఒకే చట్టం చేయాలి, 1968 లో స్టేట్ ఆఫ్ ఏపి ఎదిరి సత్యనారాయణ కేసులో గేమ్ ఆఫ్ స్కిల్ అనగా నైపుణ్య ఆధారిత క్రిందకు గ్యాంబ్లింగ్ రాదని కోర్టు తీర్పు ఒకటి వచ్చింది. 2017 లో తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్స్ పై మరియు నగదు ఆధారిత అన్ని గేమ్స్‌ను కూడా నిషేధిస్తూ ఓ చట్టం చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా 1974 లో వచ్చిన గేమింగ్ యాక్ట్‌కు అమెండ్‌మెంట్ యాక్ట్ 2020 గా రూపుదాల్చి అన్ని బెట్టింగ్ యాప్స్, రమ్మీ గేమ్స్‌ను కూడా నిషేధించింది. అయితే వివిధ చట్టాల క్రింద శిక్షలు ఇలా ఉన్నాయి.

ఐటి-2000 చట్టం క్రింద ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తే మూడేళ్లు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమాన, అలాగే ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పాల్గొంటే ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయలు జరిమాన, మనీ లాండరింగ్ నిరోధక చట్టం-2002 క్రింద బెట్టింగ్ ద్వారా డబ్బు సముపార్జిస్తే ఏడేళ్లు జైలు శిక్షతో పాటు మొత్తం సంపాదించిన సొమ్మును ప్రభుత్వ స్వాధీనము చేసుకోవడం, 1867 పబ్లిక్ గ్యాంబ్లింగ్ చట్టం క్రింద అక్రమ బెట్టింగ్ నిర్వహిస్తే ఓ ఏడాది జైలు శిక్ష, అలాగే తెలంగాణ గేమింగ్ చట్టం (సవరణ చట్టం)-2017 మరియు ఆంధ్రప్రదేశ్ గేమింగ్ (సవరణ) చట్టం-2020 క్రింద ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పాల్గొంటే ఓ ఏడాది జైలు శిక్షతో పాటు 5 వేల రూపాయలు జరిమాన, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ నిర్వహిస్తే రెండేళ్లు జైలు శిక్ష, 10 వేల రూపాయలు జరిమానాగా విధిస్తారు, తస్మాత్ జాగ్రత్త...




# వారి గెలుపు వెనక పూర్ణిమ



**2014 ఏషియన్ క్రీడలు.. శ్వేతా చౌదరి షూటింగ్‌లో కాంస్యం గెలిచింది. అలా విజేతలను ప్రకటించగానే.. ఆమె భర్త నుంచి పూర్ణిమకి ఫోన్! కాల్ కనెక్ట్ అవ్వగానే భావోద్వేగంతో 'థాంక్యు' అనే చెప్పాక అతనికీ నోట మాట పెగల్లేదు. ఇంకోసారి హీనా సిద్ధూ బంగారు పతకం గెలిచినప్పుడూ అంతే! అయితే ఈ సారి హీనానే నేరుగా ఆ మెడల్‌ని తెచ్చి పూర్ణిమ మెడలో వేసింది. అసలు ఎవరీ పూర్ణిమ రమణ్ గోమ్‌దిర్? వీళ్ల గెలుపులో ఆమె పాత్ర ఏమిటంటే..**

ఇంట్లో ఎవరికీ క్రీడా నేపథ్యం లేదు. కానీ క్రికెట్ వస్తోందంటే పూర్ణిమ కుటుంబమంతా టివి ముందుకు చేరిపోతారు. ఇక బామ్మ సంగతైతే అసలు చెప్పనక్కర్లేదు. 80 ఏళ్ల వయసున్నా టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లనీ ఆసక్తిగా చూసేది. వాటిని ఆవిడ విశ్లేషిస్తోంటే పూర్ణిమ ఆసక్తిగా వినేవారు. అసలు బామ్మ నుంచే క్రికెట్‌పై ప్రేమ మొదలైందామెకు. ఈమె స్వస్థలం ఢిల్లీ. అహ్మదాబాద్, ఢిల్లీల్లో పెరిగారు. స్కూల్ క్రికెట్ టీమ్‌లో ఆడినా తరవాత కొనసాగించలేక పోయారు. కానీ ఆటలకు సంబంధించిన కెరియర్‌నే ఎంచుకోవాలన్నది పూర్ణిమ కల. కానీ ఇంట్లోవాళ్లకేమో తను వైద్యవిద్య చదివితే చూడాలని ఆశ. ఏం తోచక చూస్తోన్న పూర్ణిమకు ఆమె అంకుల్ ఫిజియోథెరపీ చదవమని సలహానిచ్చారు. అప్పుడైతే ఆటగాళ్లతో కలిసి పనిచేయొచ్చు. అమ్మానాన్నల కలా నెరవేతుందని బెంగళూరులోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నుంచి బ్యాచిలర్స్, మంగళూరులోని డా.ఎంవీ శెట్టి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ నుంచి పిజి పూర్తి చేశారు.

**ఆట నేర్చుకుని మరీ..** అమ్మాయి.. పైగా బక్కపలచన. ఈమె ఎలా ఈ రంగంలో నెగ్గుకొస్తుంది. సహాధ్యాయులు ఎన్నోసార్లు తన ముందే ఈ సందేహాన్ని వెలిబుచ్చేవారు. కానీ పూర్ణిమ అవేమీ పట్టించుకోకుండా కష్టపడి చదివారు. చదువు పూర్తవడంతోనే తొలి అవకాశం తలుపు తట్టింది. 2010 కామన్‌వెల్త్ క్రీడల్లో పోటీపడుతోన్న సీఆర్‌పిఎఫ్ షూటింగ్ టీమ్‌కి 'స్పోర్ట్స్ ఫిజియో'గా పనిచేసే అవకాశం దక్కించుకున్నారు. ఆట సాధనలో భాగంగా, వ్యాయామం చేసేటప్పుడు క్రీడాకారులు గాయాల పాలు అవ్వడం చూస్తుంటాం కదా. అలా కాకుండా జాగ్రత్తలు సూచించడం, పొరపాటున ఏదైనా ప్రమాదానికి గురైనా త్వరగా కోలుకునేలా చూడటం వంటివి ఈమె విధులు.

ఉత్సాహంగా బాధ్యతలు నిర్వర్తించారు. దీంతో టెన్నిస్, రెజ్లింగ్.. ఇలా భిన్న క్రీడాకారులతో పనిచేసే అవకాశాలొచ్చాయి. అప్పుడే ఓ ఆలోచన తట్టింది పూర్ణిమకు. క్రీడాకారులకు సలహా ఇవ్వడం తేలికే. కానీ అవి వాళ్లకు నిజంగా ఉపయోగపడితేనే కదా ప్రయోజనం అనిపించింది. అది సాధ్యమవ్వాలంటే ఆట గురించి తెలిసుండాలి అనుకున్నా. అందుకే కోచ్‌ల దగ్గరికి వెళ్లి ఆటను నేర్పించమని అడిగా. కొత్తల్లో గాయాలు అవుతాయన్నా పర్లేదని చెప్పి మరీ నేర్చుకున్నా. అది ఆటగాళ్ల



గురించి లోతుగా తెలుసుకునే వీలు కల్పించింది అంటారు పూర్ణిమ. ఈ తత్వమే ఆమెకు ఒలింపిక్స్‌లో పాల్గొనే క్రీడాకారులతో పనిచేసే వీలు కల్పించింది.

**విజేతలుగా చేయాలని....** ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ (ఓజీక్యూ).. పూర్ణిమ పనితీరును గమనించి, తమతో కలిసి పనిచేయమని ఆహ్వానించింది. ఓజీక్యూ.. సత్తా ఉన్న క్రీడాకారురలను ఎంపిక చేసి, ఆరోగ్యకరమైన ఆహారం దగ్గర్నుంచీ కోచింగ్, అవసరమైన పరికరాలు అందించడం వరకూ అన్ని అంశాల్లో సాయం చేస్తుంది. తగిన శిక్షణనిచ్చి మెరికల్లా తీర్చిదిద్దుతుంది. ప్రకాశ్ పదుకోణ్, విశ్వనాథన్ ఆనద్, నీరజ్ బజాజ్, విద్యా షా వంటి ఎందరో ఈ సంస్థలో డైరెక్టర్లుగా ఉన్నారు. ఓజీక్యూతో కలిసి పూర్ణిమ 14 ఏళ్లుగా ఒలింపిక్స్ పారాలింపిక్స్ అభ్యర్థులకు శిక్షణలో సాయమందిస్తున్నారు. మెడికల్‌సైన్స్ విభాగానికి అధిపతిగా సంబంధిత బృందాన్నీ నడిపిస్తున్నారు. శ్వేత ఏషియన్ క్రీడలకు సిద్ధమయ్యేటప్పటికి వెన్నునొప్పితో బాధపడుతోంది. హీనాకేమో గాయంతో సమస్య. వీళ్లే కాదు.. ఇలాంటి సమస్యలతో సతమతమయ్యే మరెందరో క్రీడాకారులు వాటిని అధిగమించి పతకం సాధించినప్పుడు నేనే గెలిచా అన్నంత ఆనందం అనే పూర్ణిమ ప్రో టెన్నిస్ అకాడమీలోనూ సేవలందిస్తున్నారు. ఇంటర్నేషనల్ రగ్బీ టోర్నమెంట్‌కి డోపింగ్ కంట్రోల్ ఆఫీసరగా పనిచేశారు. ట్రాన్స్‌స్టాడియా యూనివర్సిటీకి ప్రోగ్రామ్ డైరెక్టర్ కూడా. □

# చినుకుల్లోనూ మెరుపులీనుతూ..



సీజన్ ఏదైనా.. ముఖం అందంగా మెరవాలనుకుంటాం. అయితే ఈ వర్షాకాలంలో తడిసినప్పుడు మేకప్ కరుగుతుంది. ముఖమంతా ప్యాచ్‌లుగా కనిపించడంతో ఇబ్బందిగా అనిపిస్తుంది. అలాకాకుండా ఉండాలంటే మేకప్‌లో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చాలంటున్నారు నిపుణులు.

చర్మాన్ని ఈ సీజన్‌లో పొడారనివ్వకుండా జాగ్రత్తపడాలి. వాతావరణం చల్లగా ఉందంటూ నీటిని తీసుకోకుండా ఉండకూడదు. శరీరానికి కావాల్సినంత నీటిని అందించాలి. అప్పుడే చర్మం ఆరోగ్యంగా తేమగా ఉంటుంది. ఇక మాయిశ్చరైజర్ విషయానికొస్తే మిగతా కాలాల్లో వాడే దానికి ప్రాధాన్యం ఇవ్వకూడదు. ఇది ముఖాన్ని జిడ్డుగా మారుస్తుంది. ఆ తరవాత ముఖంపై వేసే మేకప్‌నూ ప్రభావితం చేస్తుంది. బదులుగా నాణ్యమైన, నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ను ఎంచుకుంటే సరి. ఇది మేకప్‌కు మంచి బేస్ అవుతుంది.

చినుకులు పడినప్పుడు కూడా ముఖంపై ప్యాచెస్‌లా కనిపించనివ్వదు. మస్కారా కూడా వాటర్‌ప్రూఫ్ అయితేనే మేలు. కళ్లకు పెట్టిన వెంటనే త్వరగా ఆరుతుంది. తడికి కరగకుండానూ ఉంటుంది. మేకప్ తీసేయాలనుకున్నప్పుడు గులాబీనీళ్లలోనో కొబ్బరినూనెలోనో ముంచిన దూదితో తేలికగా శుభ్రం చేయొచ్చు.

**పౌడర్ ఆధారితంగా...** ముఖ చర్మం మృదువుగా మెరిసేలా కనిపించడానికి ముందుగా వేసే ప్రైమర్ విషయంలో మ్యాట్ ఫినిష్ ఇచ్చేదాన్ని ఎంచుకోవాలి. మేకప్ చెరిగిపోకుండా ఇది నిలపగలుగుతుంది. అలాగే మేకప్‌లో క్రీమ్స్ వినియోగంకన్నా పౌడర్ వాడితే మంచిది. ఈ సీజన్‌లో లైట్ వెయిట్ లిక్విడ్ ఫౌండేషన్‌లో ముందుగా కొంచెం వదులుగా ఉండే పౌడర్ కలుపుకోవాలి. మందపాటి ఫౌండేషన్ బ్రష్‌తో తేలికపాటిలేయర్స్‌గా అప్లై చేయాలి. ఈ విధానంలో ముఖం తడిసినా ప్యాచెస్‌లా కనిపించదు. స

**తక్కువగా....** లిప్‌స్టిక్ గ్లాసీగా కనిపించేది కాకుండా మ్యాట్ లుక్ ఇచ్చేది తీసుకోవాలి. అనుకోకుండా చినుకుల్లో తడిసినప్పుడు ఇది చెరగకుండా, పెదవులకు న్యూట్రల్ టింట్ ఇస్తుంది. ఎక్కువ సమయ తాజాగా కనిపించేలానూ చేస్తుంది. అంతేకాదు, వర్షాకాలలో ఎంత తక్కువ మేకప్ వేస్తే అంత మంచిది. చెక్కిళ్లు, గడ్డం, ముక్కు చివర, కనుబొమల మధ్య మానరతం వాటర్‌ప్రూఫ్ కన్సీలర్‌ను బ్రష్‌తో కాస్తంత హైలైట్ చేయగలిగితే చాలు. చివరగా మేకప్ సెట్టింగ్ స్ప్రే తప్పనిసరి. ఇది మేకప్ కరగకుండా కాపాడుతుంది. చినుకుల్లోనూ మెరిసే మోము సొంతమవుతుంది. □

# ఓటమి ఎరుగని నేత హసీనా..

**షేక్ హసీనా.. ప్రస్తుతం ప్రపంచమంతా వినిపిస్తోన్న పేరు. బంగ్లా జాతిపిత కూతురుగా ప్రపంచంలోనే అత్యధిక కాలం ఏలిన మహిళా దేశనేతగా. బంగ్లాదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన ఐరన్ లేడీగా.. ఎన్నో కీర్తికిరీటాల్ని సొంతం చేసుకున్న నాయకురాలు. నాన్న నమ్మిన్న సిద్ధాంతాలకు కట్టుబడి.. స్వదేశం కోసం ఆమె అలుపెరుగని పోరాటమే చేశారు!**

అది ఆగస్టు 15, 1975 ఢాకా నగరం అప్పుడే నిద్రలేస్తోంది. ఆకస్మాత్తుగా బుల్లెట్ల శబ్దం. అదెక్కడో కాదు, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ వ్యక్తిగత నివాసంలోనే. ఆర్మీ ఇంటిని చుట్టుముట్టిందని ఆ కుటుంబానికి అర్థమైంది. అంతా ఒక గదిలో దాక్కున్నారు. కాల్పులు నిలిచిపోయాయనుకుని ఆయన బయటకు వచ్చారు. వెంటనే ఆర్మీ అధికారులు ఆయన్ని చుట్టుముట్టి, బుల్లెట్ల వర్షం కురిపించారు. 18 తూటాలు శరీరాన్ని ఛిద్రం చేశాయి. ముజిబుర్ రక్తపు మడుగులో పడిపోయారు. కుటుంబంలో అందరూ చనిపోయారు. కానీ, ఈ మారణకాండ నుంచి ఆయన ఇద్దరు కూతుళ్లు తప్పించుకున్నారు. ఎందుకంటే వాళ్లిద్దరూ అప్పుడు జర్మనీలో ఉన్నారు. వారిలో ఒకరే బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా. బంగ్లాదేశ్ రాయబారి, తన కుటుంబ మరణవార్త వినిపించిన వెంటనే ఆమె దిగ్భ్రాంతికి గురయ్యారు. అప్పటి నుంచీ హసీనా జీవితం మారిపోయింది. అలాంటి పరిస్థితుల నుంచి బంగ్లా ప్రధాని అయ్యేవరకూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు హసీనా.

ఐదుగురు పిల్లల్లో పెద్దవారు హసీనా. 1947లో తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)లో జన్మించారు. తండ్రి అప్పటికే రాజకీయనాయకుడు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో చురుగ్గా ఉండేవారు. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం అనేకసార్లు ఆయన్ని అరెస్టు చేసింది. అందుకే హసీనా, ఆమె తోబుట్టువులకు అందరి పిల్లల్లా నాన్నతో కూర్చొని సరదాగా కబుర్లు చెప్పే అనుభూతులే లేవు.

తండ్రి ముజిబుర్, పాకిస్థానీ డిక్టేటర్ల గురించి చెప్పిన విషయాలూ, ఆయన్ను జైలుపాలు చేయడం..లాంటి పరిస్థితులు చిన్నారి హసీనాను ఆలోచింపజేసేవి. పాకిస్థాన్ మీద వ్యతిరేకతను పెంచాయి. ఢాకా యూనివ్సటీలో చదువుకునే రోజుల్లోనే రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు హసీనా. 1967లో న్యూక్లియర్ సైంటిస్ట్ వాజీద్ మియాను పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. అప్పటికి బంగ్లాదేశ్ ఉద్యమం మరింత బలం పుంజుకుని 1971లో భారత్ సాయంతో బంగ్లా స్వతంత్ర దేశంగా ఏర్పడింది.



**.. ద్వేషం పెంచుకోలేదు!..** నాన్న బంగ్లా అధ్యక్షుడు అయ్యారు. అంతా బావుంది కదా అనుకుని జర్మనీలో ఉనసన భర్త దగ్గరకు వెళ్లిపోయారు హసీనా. 1975 జులైలో కుటుంబమంతా తనను చూడ్డానికీ వచ్చారు. అయితే, అదే వాళ్ల చివరి చూపని అనుకోలేదామె. తరవాత నెలరోజులకే కుటుంబమంతా చనిపోయారన్న వార్త విన్నారు. తండ్రి మృత్యుబడిలోకి జరిగిపోయిన ఆ రాత్రి ఆమెకు ఎప్పటికీ పీడకలే. కానీ ఆమె దాన్నే తలచుకుంటూ కుమిలిపోలేదు. అది జరిగిన కొద్ది రోజులకే హసీనా ఢిల్లీ వచ్చి ప్రధాని ఇందిరాగాంధీని కలిశారు. భారత్‌లో ఆరేళ్లు నివసించారు. ఢాకాలో సైన్యం దేశాన్ని చేతుల్లోకి తీసుకుంది. దాంతో ఆమెకు ఇంటికి వెళ్లడమూ కష్టమైంది. కానీ ఎన్నో సంప్రదింపులతో ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టగలిగారు హసీనా. కుటుంబన్ని పొట్టనబెట్టుకున్న సమాజాన్ని ద్వేషించకుండా.. ఆ దేశానికే సేవ చేసేందుకు.. 1981లో నాన్న స్థాపించిన పార్టీ అవామీ లీగ్‌కు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. వేలమంది ప్రజలు ఎయిర్‌పోర్టు నుంచి ఇంటి వరకూ ఆమెకు స్వాగతం పలికారు. 15 పార్టీలను కూడగట్టి మిలిటరీ రెజీమ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేశారు. 1983లో ఆర్మీ ఢాకా యూనివర్సిటీలోకి ప్రవేశించి విద్యార్థుల మీద కాల్పులు జరిపింది. దానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తోన్న హసీనాను ఆర్మీ కళ్లకు గంతలు కట్టి మరీ కస్టడీలోకి తీసుకుంది. ఇలాంటి పరిస్థితులు నిత్యం జరిగేవి. ఇలా ఎన్నో నిర్బంధనలు.. 19 సార్లు హత్యాయత్నాలూ.. హసీనాను ఏమీ చేయలేకపోయాయి. 1996లో మొదటిసారి ప్రధాని అయ్యారామె ఆ తరవాత కథ మారింది. 2008 2014,2019, 2024 ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు మొత్తం ఐదు పర్యాయాలు ప్రధానిగా వ్యవహరించి ప్రపంచంలోనే ఎక్కువకాలం పాలించిన మహిళగానూ చరిత్ర సృష్టించారు. అనేక సంస్కరణలలతో దేశ ఆర్థిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రభుత్వ సృష్టించారు. అనేక సంస్కరణలతో దేశ ఆర్థిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రభుత్వ విధానల్లో మిలిటరీ జోక్యం కల్పించుకోకుండా చేశారు. తండ్రి నుంచి నేర్చుకున్న లౌకికవాదాన్ని ప్రోత్సహిస్తూ మైనారిటీల మద్దతునీ దక్కించుకున్నారు. కానీ అప్పట్లో తండ్రి తెచ్చిన రిజర్వేషన్లే.. నేడు ఆమెను గద్దె దిగేలా.. చివరికి దేశాన్నీ వీడేలా చేయడం బాధాకరం. □

# పరిమళంతో జ్ఞాపకశక్తి మెరుగు..

అమ్మకిస్తే జాగ్రత్తగా దాస్తుందని, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా తిరిగి వాళ్లడినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు. పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పు జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది.

దీన్ని తిరిగి తీసుకురావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్‌స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించాల్సి ఉంటుంది. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళనద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. చిన్న చిన్న విషయాలను కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలుపెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్డ్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి.ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు.

# బొమ్మన రామసుబ్బయ్య సేవలు మరువలేనివి

**సత్య టౌన్షిప్ అధినేత సముద్రాల సుబ్బారావు, బాలాజీ గ్రూప్ ఎండి కే.వీ సుబ్బారావు, ఆవులేటి శేఖర్**

**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**



బిజెపి పార్లమెంట్ కన్వీనర్,బొమ్మన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మన సుబ్బరాయుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ తండ్రి కి!! శే!! బొమ్మన రామసుబ్బయ్య 04,వ వర్ధంతి కార్యక్రమాన్ని బద్వేలు మండలం అప్పారాజుపేట వారి స్వగ్రామంలో నిర్వహించారు, ముందుగా బొమ్మన రామసుబ్బయ్య ఘాట్ కు పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు, అనంతరం బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్ మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 4,00 మంది మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని సత్య టౌన్షిప్ అధినేత సముద్రాల సుబ్బారావు (గురు) ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వి సుబ్బారావు, ఆవులేటి శేఖర్ రాయల్, జొన్నలగడ్డ సుధాకర్, శేఖర్ రెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య చేతుల మీదుగా పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచి బద్వేల్ ప్రాంత ప్రజలలో చెరగని ముద్ర వేసుకొని పలువురి ఆదర అభిమానాలు పొందిన కీర్తిశేషులు రామసుబ్బయ్యకు పలువురు ఘన నివాళులర్పించారు, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించి ఆయన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో బొమ్మన రాము, రవికుమార్, బొమ్మన లక్ష్మి, సావిత్రి, రమణమ్మ అశోక్ నాగేందర్, బాబు రత్నకుమార్ తో పాటు పలువురు పాల్గొని మృతి చెందిన రామసుబ్బయ్య ఘాటుకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు



## పాస్‌పోర్టు పోయినది

సోంబత్తిన దినేష్ సాయి,తండ్రి యర్ర య్యకస్తూరివారి పల్లి(గ్రామం పోస్ట్), చిట్వేలి (మండలం), అన్నమయ్య (జిల్లా),516104. ఏ.పి, ఇంటి నుండి జిరాక్స్ కొరకు చిట్వేలికి ప్రయాణిస్తుండగా నా కవరు అందులోని పాస్ పోర్టు నెంబరు: Y8227831 పోయినది. దొరికిన వారు 8008486616 నెంబరుకి తెలుపగలరు.

## పాస్‌పోర్టు పోయినది

షేక్ మస్తాన్, తండ్రి షేక్ భాషా సాహెబ్ 2-119, మూగవారిపల్లి(గ్రామం), ఈటమార్పురం (పోస్ట్), పెనగలూరు(మండలం), అన్నమయ్య (జిల్లా),516128. ఏ.పి, మా గ్రామంలో ఇల్లు మారుతుండగా పాత పాస్ పోర్ట్ T242062, ఎమర్జెన్సీ పాస్ పార్ట్ EC513926(ఫైల్ నెంబర్ KWTKM0037308)లు పోయినవి. దొరికిన వారు 8187837772 ఈ నెంబరు కి తెలుపగలరు.

## పాస్‌పోర్టు పోయినది

వనిపెంట ప్రసాద్, తండ్రి నరసింహులు. 3/6,నరంరాజు పల్లి(గ్రామం), ఆకేపాడు (పోస్ట్), రాజంపేట (మండలం), అన్నమయ్య (జిల్లా), 516150. ఏ.పి, ఇంటి నుండి జిరాక్స్ కొరకు రాజంపేటకు ప్రయాణిస్తుండగా నా కవరు అందులోని పాస్ పోర్టు నెంబరు: V5414677 పోయినది. దొరికిన వారు 9676873071 ఈ నెంబరు కి తెలుపగలరు.

## పాస్‌పోర్టు పోయినది

షేక్ అబ్దుల్ ఖాదర్, తండ్రి: షేక్ కాసిం వల్లి, అడ్రస్: 7/4219 శ్రీనివాస్ నగర్, ప్రొద్దుటూరు(మం)వైఎస్ఆర్ కడప (జిల్లా), ఏపీ., ప్రొద్దుటూరు టౌన్ మైదుకూరు రోడ్‌లో ప్రయాణిస్తుండగా నా పాస్పోర్ట్ పోయినది నెం: F5858463 దొరికిన వారు పై అడ్రస్‌కు మరియు ఈ క్రింది సెల్ నెంబర్‌కు 8639078942 తెలియజేయగలరు.

# ఆమె సేవలను 'బ్రిక్స్' మెచ్చింది !




**వారిది విశాఖపట్నం నాన్న రెహమాన్ లారీ డ్రైవర్, అమ్మ మదీనాబీబీ చికెన్ దుకాణం నడుపుతారు. పేద కుటుంబం నిరక్ష్యరాస్యులు అయినా ఆ తల్లిదండ్రులు ఎక్కడా వెనకడుగు వేయలేదు. పిల్లలను బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు..** వారి కృషి ఊరికే పోలేదు. కుమార్తెల్లో ఒకరైన ఆయేషా ఆ కుటుంబప్రతిష్ఠను మరో స్థాయికి తీసుకెళ్లారు. బ్రిక్స్ దేశాల యూత్ సమ్మిట్లో పాల్గొని అందరి ప్రశంసలందుకున్నారు. తన ప్రస్థానం గురించి అడిగితే ఆమె ఇలా చెబుతారు.. మేం ముగ్గురమ్మాయిలం. అమ్మ నాన్న చదువుకోలేదు. మాకు సొంతిల్లు కూడా లేదు. కానీ నాన్న మమ్మల్ని చదువుకోవాలని నిరంతరం ప్రోత్సహించేవారు. ప్రభుత్వ స్కూళ్లలోనేచదివినా మాకు ఎలాంటిలోటూ రానిచేనచవారు కాదు. పెద్దక బిటెక్, రెండో అక్క ఎంబిఎ చదివారు. నేను విసయనగరం కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయంలో పిజి చదివా. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి సీటు సాధించా. అంత పెద్ద చదువులు చదివించలేని అమ్మానాన్నలను కష్టపెట్టలేక ఫెలోసిప్‌తో సర్దుకుంటానని వారికి చెప్పి వచ్చా. అన్నట్లుగానే ఇప్పటికీ ఇంటి నుంచి డబ్బులు తీసుకోలేదు. నా ఫెలోసిప్ డబ్బులనే సరిపెట్టుకున్నా.

పిహెచ్‌డి చేస్తున్నప్పుడే విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించాను దానికో నేపథ్యం ఉంది. డిగ్రీ చదువుతున్న సమయంలో ఫీజు రీలయంబర్స్‌మెంట్ నిలిచిపోతే ఎబివిపి కార్యకర్తలు మా తరఫున పోరాడారు. నాకూ అలా అందరి తరఫున నిలబడాలని, నాయకురాలిగా ఎదగాలని అనిపించేది. సెంట్రల్ యూనివర్సిటీకి వచ్చాక దానికో రూపం వచ్చింది. ఎబివిపి సభ్యత్వం తీసుకుని సంస్థాగత కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనేదాన్ని. హెచ్‌సియూలో ఎబివిపిలో చేరిన ఏకైక ముస్లిం అమ్మాయిని నేనే. చదువుకుంటూనే యూనివర్సిటీ తరఫున పలు సామాజిక సేవా కార్యకలాపాల్లో పాల్గొన్నాను. మానవ హక్కులు, రుతుక్రమం సమయంలో పాటించాల్సిన శుభ్రత గురించి మురికివాడల్లో ప్రచారం చేశాను. మహిళా సాధికారత కోసం మిషన్ సహస్రి కింద పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాను. అటు చదువునూ ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నేను మాత్రమే ఎంపికయ్యాను. యూత్ కమ్యూనిటీ సర్వీసెస్, వాలంటరీ వర్క్‌లపై నన్ను బ్రిక్స్ సదస్సు అభినదించింది. వివిధ విషయాలపై నా ప్రతిపాదనలను కేంద్ర మంత్రి రక్షా ఖాడ్సే కూడా ప్రశంసించారు. ఇంట్లో ముగ్గురూ ఆడపిల్లలే.. ఒక్క కొడుకు లేదని తలోకరకంగా మాట్లాడేవారు వాటిని పట్టించుకోకుండా నాన్న ప్రోత్సహించేవారు. సొంతంగా ఎన్జీవో ఏర్పాటుచేయాలని పిహెచ్‌డిలో చేరినప్పుడే నిశ్చయించుకున్నా.


ఆర్.ఓ.సి.నెం : 1394/E1/2025 | తేదీ: 26.04.2025

26.04.2025

## మదనపల్లె పురపాలక సంఘము

### ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నం. | నిధులు | టెండర్ ఐ.డి.లుపనుల | అంచనాల మొత్తము |
|---|---|---|---|
| 1. | పురపాలక సాధారణ నిధులు | 804940, 804976, 804988, 804999, 805012 & 805017 | రూ.63.30 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 26.04.2025 : 07:30 PM
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేది : 05.05.2025 : 11:00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 05.05.2025 : 11:15 AM

షరతులు:
ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దపరచుటకు/ నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు
మదనపల్లె పురపాలక సంఘము

# సంక్షేమ పథకాలపై కనీస సమాచారం ఇవ్వడం లేదు




గాలివీడు, ఏప్రిల్ 29(ప్రభాతవార్త):
ప్రజా సమస్యలపై అధికారుల వ్యవహార శైలి మారాలని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం వాడివేడిగా ముగిసింది. ముందుగా జమ్మూకాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు సంతాపం ప్రకటిస్తూ ఐదు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం శాఖల వారీగా అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించగా ప్రజా సమస్యలపై పలువురు ప్రజాప్రతినిధులు ప్రశ్నలను సంధించారు. ముందుగా ఆర్‌డబ్ల్యుఎస్, గ్రామీణ ఉపాధి హామీ, హౌసింగ్, ఐసీడీఎస్, వెలుగు, పశువైద్యం, విద్య, వైద్యం, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల పనితీరుపై సుదీర్ఘమైన చర్చను కొనసాగించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎన్నడూ లేని విధంగా 40 నుంచి 50 మంది పోలీసులు, ఒక సీఐ, ఐదుగురు ఎస్ఐలతో పోలీసుల సహారా మధ్య సర్వసభ్య సమావేశం నిర్వహించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న మండలంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా సభలు నిర్వహించడం సరికాదన్నారు. సంక్షేమ పథకాల అమలులో అధికారులు కనీస సమాచారం కూడా ప్రజాప్రతినిధులకు ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. అంతేగాక గోకులాల నిర్మాణం, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపుల్లో ఓ వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కనీసం జాబ్‌కార్డుల మంజూరులో కూడా అలసత్వం ప్రదర్శించడంపై ఆయన మండిపడ్డారు. మరోవైపు శెట్టివారిపల్లె, చక్కవాండ్లపల్లె, పక్కీరారెడ్డిగారిపల్లె అంగన్వాడీ సెంటర్లలో పిల్లలను చేర్చుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గాలివీడు–2 సచివాలయం పరిధిలో టైలరింగ్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేస్తే సర్పంచ్‌గా ఉన్న తనకు సమాచారం ఇవ్వకుండా ప్రారంభించడంపై సర్పంచ్ లక్ష్మీదేవమ్మ అసహనం వ్యక్తం చేశారు. అంతేగాక మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో దిబ్బలబడి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎలాంటి ఎస్టిమేషన్లు లేకుండా వంద మీటర్ల దూరంలోకి ఎలా మారుస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, వెంకటరెడ్డి, తహసీల్దార్ భాగ్యలత, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆరోపణలు మానుకోవాలి

### టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.రఫీ


విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

మదనపల్లి ఏప్రిల్ 29ప్రభాతవార్త
నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రతిష్టను దెబ్బతీసే ఆరోపణలు చేస్తే సహించేది లేదని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.రఫీ హెచ్చరించారు. బసినికొండ పంచాయతీ సర్వే నంబర్ 682బిలో టిడిపి నాయకుల ప్రమేయంతో ఆక్రమణలు జరుగుతున్నట్లు ఓ దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో మంగళవారం అదే సర్వే నంబరులో ఇళ్ల స్థలాలు కేటాంచిన లబ్ధిదారులతో కలిసి ఆయన విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.రఫీ మాట్లాడుతూ 2015లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సర్వే నెంబర్ 682 బిలో పి.స్వాతి, ఎస్.ఆస్మా సుల్తానా, ఎం.శ్రావణి, సి.రమాదేవి, బి.త్రివేణి, పి.మల్లీశ్వరి, ఆర్.నాగమ్మ, పి.రెడ్డెమ్మ, సి.శంకరమ్మ, ఎస్.సిద్ధికలకు ఇళ్ల నిర్మించుకోవడానికి అప్పటి తహసిల్దార్ శివరామిరెడ్డి, ఆర్.ఐ సయ్యద్, విఆర్ఓ రాజేంద్ర, కృష్ణమూర్తిలు పట్టాలు ఇచ్చారన్నారు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా వారు ఇళ్ల నిర్మించుకోలేదని, కొందరూ పునాదులు వేసి వదిలేశారన్నారు. 2019లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే పునాదులు ధ్వంసం చేసి లబ్ధిదారులు ఇళ్లు నిర్మించరాదని అధికారులు తెలిపారన్నారు. 2024లో తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా విజయం సాధించడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయన్నారు. దీంతో 11 మంది లబ్ధిదారులు ఎమ్మెల్యేని కలిసి మాకు కేటాయించిన స్థలాల్లో ఇల్లు నిర్మించుకుంటామని తెలపడంతో ప్రభుత్వ నిబంధనలు మేరకు ఆ స్థలాలకు మీకు పట్టాలు ఉంటే ఇల్లు నిర్మించుకోండి అని సూచించారన్నారు. దీంతో లబ్ధిదారులు తమ స్థలాలను చదును చేసుకుని నిర్మాణాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టగా దీనిపై కొందరు లేనిపోనీ రాద్ధాంతం చేస్తూ లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే పై వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో షాబీర్, సమీల్, గౌస్, భారతమ్మ, శ్వేత, మంజు, కమలమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బహిష్కరణ చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

పీలేరు ఏప్రిల్ 29 ప్రభాతవార్త :



సీఐకు వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, మల్లాం గ్రామంలో ఎస్సీలపై సంఘ బహిష్కరణ అమలు చేసిన అగ్రకులాల పెత్తందారులపై ఎస్సీ, ఎస్టీ ఆత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మాల మహానాడు మండల యూత్ అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. యుగంధర్ కు ప్రజాసంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, సీపీఐ నాయకులు తపాయి వెంకటేష్, పీలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, అఖిల భారత బంజారా సేవా సంఘం నాయకులు మూడే హరి నాయక్ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం మల్లాం గ్రామంలో ఎస్సీలను సంఘ బహిష్కరణను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నంతకాలం, ఆర్థిక, అంగ, అధికార బలం వారి చేతుల్లో ఉన్నంతకాలం ఎస్సీ, ఎస్టీలపై అరాచకాలు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను గుర్తించి వారిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని మరోసారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బోదేషా వలి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. నరసింహులు, మాల మహానాడు సీనియర్ నాయకులు ఆర్. ద్వారకనాథ్, రెడ్డెయ్య, ఆటో యూనియన్ నాయకులు అత్తర్ ఇబ్రహీం, బావాజీ, మోలా, రిజ్వాన్, అక్రమ్, సుబ్బరాజు, రమణ, ఖాదర్ బాషా, వెంకటరమణ, మస్తాన్, శీన, ప్రభుతేజ, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి భూముల కౌలుకు వేలం

### రూ 3.30 లక్షలు ఆదాయం..

చాపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :
మండలంలోని అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో భూములు కౌలుకు జరిగిన వేలం ద్వారా 3,30,000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ పీవీ నారాయణ యాదవ్, ఇవో కె. శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం జరిగిన వేలం పాటలో షాప్ రూం వేలంలో గత సంవత్సరం కంటే ఈ ఏడాది 2400 రూపాయలు అధికంగా శేఖర్ రెడ్డి 50,400 రూపాయలకు వేలం దక్కించుకున్నారు. భూమికి సంబంధించిన వేలంలో గతం కంటే రూ 35,000 అధికంగా ఈ సంవత్సరం సీతారాంపురం గ్రామానికి చెందిన చిన్న పుల్లారెడ్డి 61,000 రూపాయలు పాడుకున్నారు. టీటీడీ కళ్యాణ మంటపం నందు సప్లయర్ సామాన్లు బాడుగకు గత సంవత్సరం కంటే రూ 20,000 అధికంగా అల్లాడుపల్లె గ్రామస్తులు వీరారెడ్డి ఈ సంవత్సరం 3,30,000 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ వేలం పర్యవేక్షకులుగా మైదుకూరు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ప్రసాద్ రావు, ఛైర్మన్ పెరుగు వీర నారాయణ యాదవ్, రాసుపల్లె వీరారెడ్డి, కార్యనిర్వహణాధికారి కె.శ్రీనివాసులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.


వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

## సమస్యలపై రెండవ రోజు నిరసన



మైదుకూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:
ఏపీపీటీడీ లో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న సమస్యలపై, యాజమాన్యం సిబ్బంది పట్ల వ్యవహరిస్తున్న వ్యతిరేక ధోరణికి నిరసనగా నేషనల్ మజ్దూర్ యూనిట్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమ కార్యాచరణలో భాగంగా మైదుకూరు డిపో నందు ఏప్రిల్ 2,3 తేదీల యందు ఎర్ర బ్యాడ్జిల్ ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. అలాగే ఈ నెల10,11తేదీల యందు పెద్ద ఎత్తున గేట్ మీటింగ్ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈనెల17 వ తేదీన మెమొరాండం లోని అంశాలు ప్లకార్డులు ద్వారా ప్రదర్శించి నిరసన తెలియజేయడం జరిగింది. తదుపరి కార్యాచరణలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిసిఎస్ డెలిగేట్ యన్. వి.నరసింహులు, డిపో ప్రెసిడెంట్ ఎస్.నాగరాజు,యం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ రోజు 2వ రోజు నిరాహార దీక్షలో భాగంగా ఈ రోజు నిరాహార దీక్షలో కూర్చున్న వారు ఏ.రాజా, ఏ.సి. కృష్ణయ్య, ఈ కార్యక్రమంలో డిపో సిసిఎస్ డెలిగేట్ ఎన్.వి.నరసింహులు, డిపో ప్రెసిడెంట్ ఎస్.నాగరాజు, యం.వెంకటేశ్వర్లు గ్యారేజ్ సెక్రెటరీ వై.ఎస్.రాయుడు మాట్లాడుతూ సర్క్యులర్ 1/2019ను వెంటనే అమలు చేయాలని, అక్రమ సస్పెన్షన్ ను, రిమూవల్స్ వెంటనే ఆపాలి, గ్యారేజ్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి, ఈ హెచ్ ఎస్ స్థానంలో పాత వైద్యం పునరుదరించాలి, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జి.ఓ ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.వి.రెడ్డి, జి.ఆర్. రెడ్డి, పి.పోతులురయ్య, యం. పురుషోత్తం, జి.రెడ్డయ, కె. రాజు, కె.జె. కుమార్, యం.ఎస్.రాయుడు, టి.ఎస్. రాయుడు, పి.ఎస్. గంగాధర్,కె. శ్రీనివాసులు, యం.శివయ్య, కె.వి.ఎస్.రావు, పి.ఓబన్న, ఎన్.ఎస్. రాయుడు, బి.యం.రావు కె.యం.నిరంజన్, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## అన్నదమ్ముల పిల్లలు అదృశ్యం

### - ప్రొద్దుటూరు ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో ఘటన

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరులోని ఆర్ట్స్ కాలేజీ రోడ్డుకు చెందిన అన్నదమ్ముల పిల్లలు ఇద్దరు అదృశ్యమయ్యారు. సంబటూరు వెంకటరమణ కుమారుడు వెంకట దర్శన్ ఇటీవలె 10వ తరగతి పరీక్షలు రాశాడు. ఇంట్లో రూ.500 కనిపించలేదని దర్శన్‌ను తల్లిదండ్రులు మందలించారు. దీంతో దర్శన్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తరువాత ఇదే వీధిలో ఉంటున్న తన చిన్నాన్న ఇంటికి వెళ్లాడు. అక్కడే తన చిన్నాన్న కుమారుడు లక్ష్మణ్‌తో కలిసి కొంత సేపు ఆడుకున్నాడు. ఈ క్రమంలో ఇద్దరు కలిసి ఇంట్లో చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయారు. ఇరువురి కుటుంబ సభ్యులు పట్టణంలో, బంధువుల ఊళ్లలో గాలించినా వారి ఆచూకీ తెలియలేదు. ఈ క్రమంలో వెంకటరమణ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పిల్లలిద్దరూ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పిల్లల ఆచూకీ తెలిసిన వారు వన్‌టౌన్ పోలీసులకు 9121100587 నంబరుకు సమాచారం అందించాలని ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు.

## మేడేని జయప్రదం చేద్దాం..

జమ్మలమడుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:



స్థానిక పాత బస్టాండు ఆటో స్టాండు వద్ద మేడేని జయప్రదం చేద్దామని కార్మిక హక్కులను కాపాడుకుందామంటూ కార్మిక నాయకులు నినాదాలు చేశారు. అనంతరం సీఐటీయూ టౌన్ అధ్యక్షులు జి.ఏసుదాసు, కార్యదర్శి దాసరి విజయ్ కమిటీ సభ్యులు కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం సీఐటీయూ కార్యదర్శి దాసరి విజయ్ మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం పెద్దఎత్తున పోరాటం చేసింది. దీని ఆధారంగా కార్మికులందరికి 24 గంటలను 3 విభాగాలుగా విభజించి 8 గంటలు నిద్రకు, 8 గంటలు పని చేసేందుకు, మిగిలిన 8 గంటలు తమ దైనందిన కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. 8 గంటల పని దినాన్ని తుంగలో తొక్కి అదనపు పని గంటల పేరుతో, పాత విధానాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కార్మిక వర్గం అంతా ఏకమై కార్మిక అమలుకు కావాల్సిన చట్టబద్ధ సౌకర్యాలు, కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి శేఖర్, అధ్యక్షులు నాగన్న, ప్రభావతమ్మ, మైఖేల్, నాగేంద్ర, దివాకర్, ప్రసాద్, సిద్దపల్లెబాషా, పాములేట పాల్గొన్నారు.

## 2వ రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్షలు

జమ్మలమడుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:
ఎన్ఎన్‌యూఏ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు 2 రోజుల రిలే నిరాహారదీక్షలో భాగంగా 2వ రోజు జమ్మలమడుగు డిపో కార్యదర్శి కె.శివుడు ఆధ్వర్యంలో నిరాహారదీక్షలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కడప రీజనల్ కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ ఉద్యోగుల ఉద్యోగ భద్రతా సర్క్యులర్ 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలన్నారు. అక్రమ సస్పెన్షన్లను అక్రమ రిమూవల్స్ ఆపాలని డిమాండ్ చేశారు. గత 4 సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలన్నారు. ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని, ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్దరించాలన్నారు. 114 జీవోలో పొందుపరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్సులను 150 నుంచి 400 వరకు చెల్లింపులు చేయాలన్నారు. ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈఓఎల్‌లో మంజూరు చేయాలన్నారు. ఆఫీసు సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణాలను అనుమతించాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఛైర్మన్ శేషన్న, కమిటీ మెంబర్ రవిబాబు, సీసీఎల్ డిలికేట్ కాంతయ్య, గ్యారేజీ కార్యదర్శి ఎస్ఎం అలీ, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఐఎస్ఓ సర్టిఫికేషన్ కోసం చేపట్టిన పనులను పరిశీలించిన సర్పంచ్, ఈఓ


సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్, ఈఓ

పీలేరు ఏప్రిల్ 29 ప్రభాతవార్త :
పీలేరు గ్రామపంచాయతీకి ఐఎస్ఓ సర్టిఫికేషన్ సాధనలో భాగంగా చేపట్టిన సుందరీకరణ పనులను సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, ఈఓ గురు మోహన్ పరిశీలించారు. మంగళవారం వారు పంచాయితీ కార్యాలయంలోపల, వెలుపల చేపట్టిన పనులను తనిఖీ చేస్తూ మార్పు, చేర్పుల కోసం సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యాలయానికి కార్పోరేట్ స్థాయి హంగులు తేవడానికి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణీకరణ సంస్థ (ఐఎస్ఓ) సాధించడం ద్వారా పీలేరు గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడపడానికి అవసరమైన అదనపు, ప్రత్యేక నిధుల సాధనలో భాగంగా కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యంగా నిరీక్షణ గది, హెల్ప్ లైన్ డెస్క్, పౌర సేవల సూచిక బోర్డు, స్వచ్ఛమైన త్రాగునీరు, మరుగుదొడ్లు, చంటి పిల్లలకు తల్లులు పాలు పట్టడానికి సౌకర్యంగా గది, రికార్డుల ఆన్లైన్ నిర్వహణ, నిర్దేశిత సమయంలో పౌరులకు సేవలు అందించే సౌకర్యం, కార్యాలయంలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా సుందరీకరణ పనులు వంటి పనులు చేపట్టినట్లు చెప్పారు.

## అవస్థలు పడుతున్న ఎయిర్టెల్ కస్టమర్



బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 29 ప్రభాతవార్త
బ్రహ్మంగారిమఠం మండలంలో గత వారం రోజులుగా నెట్వర్క్ గంటల తరబడి సిగ్నల్స్ లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ పుణ్య క్షేత్రమైన బ్రహ్మంగారిమఠంకు వచ్చేటువంటి భక్తులు, వ్యాపారస్తులు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలో ముఖ్యంగా సాఫ్ట్వేర్ ఎంప్లాయిస్ గంటల తరబడి నెట్వర్క్ లేక అధికారులకు సమాధానం చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసరంగా ఉపయోగించుకోవాల్సిన రాకపోకలను సమాచారం తెలియకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. మండలంలో నెట్వర్క్ లేకపోవడంతో తీవ్రంగా కస్టమర్స్‌కు తీవ్ర నష్టం కలిగిస్తుందని, కావున త్వరగా యాజమాన్యం స్పందించి మరల ఆ ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కోరుకుంటున్నాం లేని పక్షంలో ఆందోళన చేపడతామని వారి హెచ్చరించారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మదనపల్లె, ఏప్రిల్ 29 ప్రభాతవార్త
శంకర నేత్రాలయ చెన్నై వారి మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ పుట్టపర్తి టీం మరియు ఏఆర్ యస్ఆర్ చారిటబుల్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణం,జి.ఆర్.టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు ప్రాజెక్టు కోఆర్డినేటర్ భానుప్రకాష్ రెడ్డి తెలిపారు.శంకర నేత్రాలయ యూఎస్ బోర్డు మెంబర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానమని,అన్ని ఇంద్రియాల కంటే మనిషికి కన్ను ఎంతో ప్రాముఖ్యమైందన్నారు. ప్రతి ఒక్కరూ తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఇంచార్జీ భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరంలో పాల్గొన్న వారికి శుక్లం లేదా కంటి పొర ఉన్నవారికి ఇక్కడే ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి మందులు అందివ్వనునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిటి కాలేజీ కరస్పాండెంట్ వైఎస్ మునిరత్నం,జిఆర్టి స్కూల్ ప్రిన్సిపాల్ జగన్మోహన్,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్.మునిగోపాల కృష్ణ,రామచంద్ర,లోకల్ వాలంటీర్స్ మల్లూరి నారాయణ రెడ్డి, రామక్రిష్ణ, శ్రీనివాసులు, చిన్న, గంగాధర్ పాల్గొన్నారు.

## ఆలయాలను సందర్శించిన ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్

రామసముద్రం ఏప్రిల్ 29ప్రభాతవార్త



మండలంలోని ధూప దీప నైవేద్యాలకు చెందిన దేవాలయాలను ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ మంగళవారం సందర్శించారు. ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు ధూప దీప నైవేద్యం కింద ఉన్న ఆలయాలను సందర్శించి పూజకైంకర్యాలను పరిశీలించారు. మండలంలోని చెంబకూరు, రామసముద్రం, ఊలపాడు, ఉప్పినెల్లి, ఆర్. నడింపల్లి, వనగానిపల్లి, గుంతయంబాడి, కురిజల, తదితర గ్రామాలలోని ఎండోమెంట్ ఆలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలలో పూజలతో పాటు ఆలయాలకు సంబంధించిన భూములను కూడాపరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఆలయ అర్చకులు, కమిటీ మెంబర్లతో పాటు గ్రమస్తులపైన ఉందన్నారు. గుంతయంబాడిలో ఆలయాల భూముల లీజు వసూళ్లకు చర్యలు తీసుకుంటామని అర్చకులు మల్లిఖార్జున దీక్షిత్‌కు తెలిపారు. అనంతరం కురిజలలో నూతనంగా నిర్మిస్తున్న చెన్నరాయస్వామి ఆలయాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఈవో రమణ సిబ్బంది రాజేష్, అర్చకులు, రైతులు ఉన్నారు.

## లైట్లు స్విచ్ ఆఫ్ చేసి నిరసన చేపట్టాలని పిలుపు

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :



ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు ప్రొద్దుటూరు జేఏసీ ఆధ్వర్యంలో 2025 వక్ఫ్ సవర్ణ చట్టం కేంద్రం వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఏప్రిల్ 30 వ తేదీ రాత్రి 9:00 నుండి 9:15 నిమిషాల వరకు లైట్ స్విచ్ ఆఫ్ చేసి నిరసన వ్యక్తం చేసే కార్యక్రమన్ని పట్టణ ప్రజలు చుట్టూ ప్రాంతంలా వారు ప్రజా సంఘాల వారు, లౌకికవాదులు,రాజ్యాంగ పరిరక్షణ వాదులు, కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ రాజ్యాంగ వ్యతిరేకమైన ఈ చట్టాని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తూ మీ గృహాలు, ఆఫీస్, షాప్, ఫ్యాక్టరీ, కంపెనీల లో లైట్ స్విచ్ ఆఫ్ చేసి నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని జేఏసీ సభ్యులు షేక్ సలీం, హిదాయతుల్లా, మోలానా మక్బుల్ అహమ్మద్ కోరారు.

## వెల్లాల బ్రంహోత్సవం గోడపత్రాలు విడుదల

రాజుపాళెం, ఏప్రిల్29, ప్రభాతవవార్త.
మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీచెన్నకేశవస్వామి, శ్రీసంజీవరాయస్వామి మరియు శ్రీభీమలింగేశ్వరస్వామి వారి బ్రంహోత్సవం ఆహ్వాన గోడపత్రాలను ఉత్సవ కమిటి చేర్మెన్ జి.యల్ నారాయణరెడ్డి, ఇ.ఓ,వెంకటరమణ శ్రీవెల్లాల సంజీవరాయస్వామి సన్నిధిలో మంగళవారం విడుదల చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ మే 8వతేది నుండి 16వ తేది వరకు స్వామి వారి బ్రంహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చేర్మెన్ రామసుబ్బారెడ్డి,టిడిపి నాయకులు సుబ్బిరెడ్డి, సీనియర్ అసిస్టంట్ రామ్మోహన్, వేదపండితులు తదితరులు పాల్గోన్నారు.

## గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ

రామసముద్రం ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మండలంలోని అరికల గ్రామ పంచాయతీలోని చిట్టెంవారి పల్లె గ్రామంలో మంగళవారం ఎంపిడిఓ భానుప్రసాద్ సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే మాలేనత్తం గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్న సర్వేలపై ఇంటి పన్నుల వసూలపై గ్రామ సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ పలుసూచనలు చేశారు. సచివాలయం సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్త శుద్దితో కృషి చేయాలని ఎంపిడిఓ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రామసముద్రంలో కార్డెన్ సెర్చ్ 20 బైకులు సీజ్

రామసముద్రం ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మండల కేంద్రం లోని గాజుల నగరంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. మంగళవారం ఉదయం సబ్ డివిజన్ డీఎస్పీ మహేంద్ర ఆదేశాల మేరకు సీఐ సత్యనారాయణ ఎస్సైలు రవికుమార్, దిలీప్ కుమార్, తిప్పే స్వామి,పోలీస్ సిబ్బంది తో కలిసి ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. ఇందులో భాగంగా గల్లీ,గల్లీని, ప్రతి ఇంటిని తనిఖీలు చేశారు. ఈ కార్డెన్ సెర్చ్ లో సీఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించొద్దని కోరారు.యువత అతి వేగంగాతో వాహనాలను నడపొద్దన్నారు. అలాగే ప్రమాదాల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. అలాగే చదువు పై దృష్టి సారించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. కార్డెన్ సెర్చ్‌లో భాగంగా సరైన పత్రాలు లేని 20 బైకులు, టాటా ఏసీ ని సీజ్ చేశారు. గ్రామాల్లోని సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయం

ప్రొద్దుటూరు ఏప్రిల్ 29 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరితో ప్రవేశపెట్టిన పి4 విధానాన్ని నమూనాగా తీసుకొని రాయలసీమ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు వందరోజుల పాటు పరిశీలన నేడు ప్రారంభించనున్నట్లు జ్యోతి ఫుడ్స్ సీఈవో జక్కా పెద్దన్న తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇద్దరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ గ్రామంలోని రైతులకు ఏ వస్తువునైనా తయారు చేయడానికి ప్రోత్సాహం అందిస్తామన్నారు. జ్యోతి ఫుడ్స్ ప్రధానంగా మానవునికి అవసరమైన నిత్యవసరాలు తయారుచేసి పెద్ద నగరాలలో ఉన్న మాల్స్ కు ఎగుమతి చేసే విధంగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పీ4 విధానాన్ని నమూనాగా తీసుకొని వంద రోజులపాటు పరిశీలనను ప్రారంభిస్తున్నామని తెలిపారు ఈ ప్రారంభోత్సవానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 200 మంది ఇన్వెస్టర్లతో సమావేశం నిర్వహించి పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మేనేజర్ అజయ్ సిఎఫ్ఓ రాజా సిఓఓ జై మార్కు పాల్గొన్నారు.

## డిసిఓ చర్యలు చేపట్టాలి

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌కి వత్తాసు పలుకుతున్న DCO నీ సస్పెండ్ చేయాలని విద్యార్థి యువజన సంఘాల డిమాండ్ చేశాయి. విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా DYFI జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్, AISB జిల్లా కన్వీనర్ రాజేంద్ర, PSFI జిల్లా కార్యదర్శి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కైపు రామాంజనేయులు, APPA కన్వీనర్ భాస్కర్‌లు మాట్లాడుతూ కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు కూడా అయ్యిందని తెలిపారు. కేసులు నమోదు కాబడిన వాళ్ళు అక్కడే ప్రిన్సిపాల్‌గా వుంటే విద్యార్థులలో అభద్రతాభావం కలుగుతుందన్నారు. అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం కూడా చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు

## చికెన్ మటన్ షాపులపై తనిఖీలు


చికెన్ సెంటర్ తనిఖీ చేస్తున్న అధికారులు

మదనపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త
పట్టణంలోని చికెన్, మటన్ షాపులను హోటళ్లను మంగళవారం మున్సిపల్, ఆహార భద్రత అధికారులు తనిఖీ చేశారు. చికెన్, మటన్ అమ్మకందార్లపై, హోటళ్ల పై నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించిన మదనపల్లె సబ్ కలెక్టర్. మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఆదేశాల మేరకు జిల్లా ఆహార భద్రత అధికారి డా. కె. షమీం భాషా,మదనపల్లె మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ యస్. వెంకటసుబ్బయ్య మదనపల్లె పట్టణంలో చికెన్ షాపులను. ఎక్కువ కాలం ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచిన చికెన్,మటన్ ప్రజలకు అమ్మ రాదని వ్యాపారస్తులకు , హోటల్ నిర్వాహకులకు సూచించారు. వంట నూనెను మళ్లీ మళ్లీ ఉపయోగిస్తే అది చెడు కొలెస్ట్రాల్‌గా మారుతుందని అలా మారిన నూనెతో చేసిన ఆహా పదార్థాలను తింటే జీర్ణకోశ వ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ లాంటి వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006 ప్రకారం హోటల్ యజమానులు మరియు ఇతర ఆహార వ్యాపారస్తులు విధిగా ఫుడ్ సేఫ్టీ,లైసెన్స్ తీసుకొని వారు వెంటనే తీసుకోవాలని వారు తెలిపారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహార భద్రతా శాఖ సీనియర్ అసిస్టెంట్ పి. సీతారామయ్య మున్సిపల్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె మాజీ ఎంపీపీ రాధమ్మ మృతి

తంబళ్లపల్లె ఏప్రిల్ 29 ప్రభాతవార్త :



తంబళ్లపల్లె మండల మాజీ ఎంపీపీ రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. తంబళ్లపల్లె పంచాయతీ ఎగువ బోయపల్లి కు చెందిన రాధమ్మ 2014లో తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీటీసీగా పోటీ చేసి గెలిచి ఎంపీపీగా ఎన్నికయ్యారు. ఆమె అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందగా మంగళవారం బోయపల్లెలో అంత్యక్రియలు జరిగాయి. ఎంపీపీగా తంబళ్లపల్లె మండల అభివృద్ధి కోసం కృషి చేశారు. రాధమ్మ మృతి పై మాజీ ఎంపీపీ నాగరత్న రెడ్డప్ప, పలువురు ప్రజా ప్రతినిధులు సంతాపం ప్రకటించారు.

# మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**రాయచోటి ఏప్రిల్ 29 ప్రభాత వార్త**

పని ప్రదేశంలో ఏర్పడే సమస్యలను మహిళా ఉద్యోగులు ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ఎదుర్కోని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లో అమరావతి ఏపీజేఏసీ జిల్లా శాఖ ఏర్పాటు చేసిన " షీ బాక్స్"ను మహిళ ఉద్యోగులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ లో మహిళా ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... మహిళల సమస్యలపై " షీ బాక్స్"ను ఏర్పాటు చేయడం శుభపరిణామం. ప్రధానంగా మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న ప్రదేశంలో ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను బయట చెప్పడానికి లేదా లైంగిక వేధింపుల అంశాలలో తమ పేర్లు బయట పెట్టడానికి చాలామంది ఇష్టపడుటలేదు. మహిళలు తమ సమస్యల పరిష్కారం దిశగా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి. ఏదైనా సమస్యపై మహిళలు ఫిర్యాదు చేయడమే కాకుండా వాటిని ఎదుర్కోవడం సమస్యపై ధైర్యంగా నిలబడే విధంగా చైతన్యవంతులు కావాలన్నారు. వాస్తవిక సమాచారం ఆధారాలతో తమ దృష్టికి వచ్చిన ఏ సమస్య నైనా తప్పకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళా ఉద్యోగుల సంక్షేమంతో పాటు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కలెక్టరేట్లో మహిళలకు ప్రత్యేకంగా టాయిలెట్ల నిర్మాణం కూడా చేపట్టామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి కార్యాలయంలో మహిళలకు విడిగా టాయిలెట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సి బాక్సును ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా దానిని తగువిధంగా పర్యవేక్షణ చేయాలని, మహిళల్లో అవగాహన పెరిగేందుకు ఏపీ జేఏసీ మహిళా సభ్యులు కృషి చేయాలని పేర్కొన్నారు సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ... రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న మహిళలు ఏదేని సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చినపుడు వాటి పరిష్కార దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఒక మహిళ ఉద్యోగికి ఏదైనా సమస్య వస్తే తోటి మహిళా ఉద్యోగులు అండగా ఉండాలని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే దిశగా అవగాహన పెంచాలన్నారు. ప్రతి మహిళ ఉద్యోగి షి బాక్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో అమరావతి ఏపీజేఏసి జిల్లా చైర్మన్, రాయచోటి తాసిల్దార్ నరసింహ కుమార్ మరియు జనరల్ సెక్రెటరీ వైష్ణవి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు కొన్ని సమస్యలను మోఖికంగా తెలపలేకపోవచ్చు. రాతపూర్వకంగా అర్జీతో అధికారిని కలవాలన్న కొద్దిగా బిడియం మరియు భయపడే పరిస్థితిలో కొంతమంది ఉన్నారు. అలాంటి వారికి భరోసా కల్పిస్తూ వారి సమస్యలు తెలుపుకునే ఒక అవకాశం కల్పించాలని భావనతో రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో ఏపీ జేఏసీ వారు షీ బాక్సులను ఏర్పాటు చేయాలని సంకల్పించిన మేరకు నేడు కలెక్టరేట్లో బాక్సు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా నందలి మూడు డివిజన్లో తమ శాఖ సబ్ కమిటీలను ఏర్పాటు చేసుకొని, మహిళా ఉద్యోగులందరూ చక్కగా పనిచేసుకోవాలని సదుద్దేశంతో సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఏపీజేఏసీ మహిళా ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల మహిళ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## టీటీడీ చైర్మన్ కలిసిన టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్



**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు ను హైదరాబాదులోని టీవీ, 5 కార్యలయం లో మంగళవారం ఉదయం వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కనమర్లపూటి శ్రీ రామచంద్ర వరప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు, అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం బి,ఆర్ నాయుడు కుటుంబ సభ్యులకు అలాగే ప్రజలందరికీ ఉండాలని వారు ఆకాంక్షించారు.

# మంచూరు సూర్యనారాయణరెడ్డికి వెల్లువెత్తిన అభినందనలు







**బద్వేలుఅర్బన్ ,ఏప్రిల్ 29 (ప్రభాతవార్త):**

ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణరెడ్డి డీసీసీబీ చైర్మన్‌గా సోమవారం నియమితులైన విషయం విధితమే. కాగా ఆయన మంగళవారం టీడీపీ నాయకులతో కలిసి స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ గా బయలు దేరి నాలుగురోడ్ల కూడలిలోని దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి తోపాటు ఎన్‌టీఆర్, అంబేద్కర్ కాంస్య విగ్రహాలకు గజమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు కాంట్రాక్టర్లు, నాయకులు అడుగడుగునా బాణాసంచాలు కాలుస్తూ అడుగడుగునా శాలువా పూలమాలలతో ఘనసన్మానం చేసి ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ మేరకు వారు మాట్లాడుతూ పార్టీని వెన్నంటి ఉండే వారికి ఎప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తన నియామకంతో మరోమారు రుజువైందన్నారు. అన్నదాతలకు అందుబాటులో ఉంటూ తన విధులు అంకితభావంతో ఇర్వహిస్తానన్నారు. తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగగించినందుకు ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్, విజయమ్మ, రితేష్‌లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తాను అంకితభావంతో విధులు నిర్వహించి అర్హులైన అన్నదాతలకు రుణాలు అందించేందుకు కృషిచేస్తూ ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటామని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ నాయకులు గుర్రంపాటి వెంగళరెడ్డి, మిత్తికాయల రమణ, మాజీ స్టేట్ డైరెక్టర్ మహబూబ్‌బాష (బిగ్‌బాష), జహంగీర్‌బాష, మాచునూరు క్రిష్ణారెడ్డి, శివారెడ్డి, జగీశ్వర్‌రెడ్డి,మణ్యం సుధాకర్‌రెడ్డి, కొత్తపు మునిరెడ్డి,అరవ శ్రీనివాసులరెడ్డి, ఊరిబిండి నరసింహారెడ్డితో పాటు పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశ పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణరెడ్డి, పార్టీకి మరియు ప్రజలకు అందించిన సేవలను గుర్తించి ఆయనను డీసీసీ బ్యాంకు చైర్మన్‌గా నియమించడం జరిగిందన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా అనేక సేవా కార్య క్రమాలను నిర్వహిస్తూ కరోనా సమయంలో బద్వేలు మున్సిపాలిటీతో పాటు అట్లూరు మండలంలో కూడా ఆయన అందించిన సేవలకు గుర్తింపు ఇస్తూ ఈ పదవిని ఇవ్వడం చాలా సంతోషదాయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పదవులు మరెన్నో అలంకరించి డీసీసీ బ్యాంకు ద్వారా రైతులకు రుణాలు అందించి అందరినీ ఆదుకోవాలని ఆయనకు స్వీట్ తినిపించి భారీస్థాయిలో శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్ తినిపించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాక్రిష్ణారెడ్డి, వంతాటి దానం, సుబ్బరాయుడు, తో పాటు పలువురు అట్లూరు, బద్వేలు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## మంత్రి సత్య కుమార్‌ను కలసిన బీజేపీ సీనియర్ నాయకులు

**బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను మంగళగిరి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో బద్వేలు బీజేపీ సీనియర్ నాయకులు కొలిశెట్టి వెంకటరమణయ్య కలిసి భూ సమస్య ల పై వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన వారధి కార్యక్రమం లో మంత్రి కి నియోజకవర్గం లో నెలకొన్న భూ ఆక్రమణ ల పై వివరించినట్లు తెలిపారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 29 ప్రభాతవా ర్త**



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఏదో ఒక నామినేట్ పదవి ఇవ్వాలని లోకేష్ ను కోరారన్నారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సరైన సమయానికి సరైన పదవి ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒకరికి సముచిత స్థానం కల్పిస్తామని లోకేష్ భరోసా ఇచ్చారన్నారు.

## విద్యారంగ వ్యవస్థపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు



**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 29 ,ప్రభాతవార్త**

విద్యారంగ వ్యవస్థపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని వైయస్సార్సీపి విద్యార్థి విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయ ఆవరణలో. ఆ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగం పట్ల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇంజనీరింగ్, డిగ్రీ,ఫార్మసీ, ఎంబీఏ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను చెల్లించకపోవడంపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలనీ ఆయన డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రామ సుబ్బారెడ్డి, బద్వేలు మండల కన్వీనర్ మల్లేశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీరాములు, చెన్న కృష్ణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**పులివెందుల,ఏప్రిల్29, ప్రభాత వార్త:**

నేత్రదానానికి ప్రతి ఒక్కరు సహరించాలని స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు అన్నారు అన్నారు. మంగళవారం పట్టణం లోని కచేరి రోడ్ లోని నాగయ్య ఆశ్రమంలో నివాసం ఉంటున్న కదుమూరు లక్ష్మీదేవి మరణించడంతో ఆశ్రమం నిర్వాహకులు రమాదేవి, అంధుల ఆశ్రమం నిర్వాహకులు రామ్ మోహన్, వెంకటేష్, వెంకటమ్మ, గంగమ్మ లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నిషియన్ హరీశ్ తో కలిసి అంధుల ఆశ్రమం వెళ్ళి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన 7093204537 లేదా 9966509364 లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులకు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



నేత్ర నిధికి కార్నియా లను అందజేస్తున్న లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు

## రితేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసిబి చైర్మన్



**బద్వేలు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన మంచూరు సూర్య నారాయణ రెడ్డి మంగళవారం బద్వేల్ టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు పదవి రావడం కోసం కృషి చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపి శాలువా , పూలమాలలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఇంత పెద్ద బాధ్యత తనకు అప్పజెప్పడం చాలా సంతోషంగా ఉందనీ పార్టీ కోసం పాటుపడే వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మరోసారి తన నియామకంతో రుజువు అయిందని ఆయన తెలిపారు. రాబోయే రోజులలో పార్టీని తీసుకెళ్లేందుకు తన సాయ శక్తుల కృషి చేస్తానన్నారు. అధిష్టానం నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన బాధ్యత సక్రమంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డితో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మోటార్ల దొంగలను పట్టుకున్న రైతులు

**పులివెందుల,ఏప్రిల్29, ప్రభాత వార్త:**



పులివెందుల మున్సిపాలిటీ పరిధి లోని అరటి తోటల్లో వరుస దొంగతనాలు రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సోమవారం రాత్రి పులివెందుల మున్సిపాలిటీ పరిధి లోని వెంకటాపురం గ్రామం లోని అరటి తోటలో దొంగతనానికి వచ్చినటువంటి దొంగలను ఇద్దరిని రైతులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. కొంతకాలం నుంచి వెంకటాపురం, వెలమవారి పల్లి తదితర ప్రాంతాల్లోని తోటలలోని విద్యుత్ మోటార్ల వైర్లు, స్టార్టర్లు, ఫీజు క్యారియర్లను దొంగలు తీసుకొని వెళుతున్నారు. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తోటల్లో దొంగలకు కాపలా కాస్తూ నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని రైతులు పేర్కొంటున్నారు. అదుపులోకి తీసుకున్న ఇద్దరితో సమాచారాన్ని రాబట్టి దొంగలందరిని కట్టడి చేయాలని రైతులు పేర్కొంటున్నారు.

## సమ్మర్ క్యాంపును ఆకస్మికంగా తనిఖీ

**పులివెందుల, ఏప్రిల్29, ప్రభాత వార్త:**

నియోజక వర్గంలోనీ వేముల మండలంలోని స్థానిక గ్రంథాలయం శాఖ లో 28 నుండి నిర్వహిస్తున్న సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలతో కథలు చదివించారు. ఈ వేసవి సెలవులు విద్యార్థులు అందరూ గ్రంథాలయానికి వచ్చి సమ్మర్ క్యాంపు ను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ లో పిల్లలకు కథలు చెప్పడం కథలు చదివించడం సృజనాత్మక కృత్యాలను,డాన్స్, క్యారమ్స్,చెస్,డ్రాయింగ్ మొదలగు కృత్యాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే గ్రంథాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి చిన్నతనంలోనే గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ నారు బోయిన గంగాధర్ యాదవ్,పాఠకులు శ్రీనివాసులు అబ్దుల్ వలి,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి



**పులివెందుల, ఏప్రిల్29, ప్రభాత వార్త :**

రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు కావాలని ఎస్ఎంఎస్ జిఎం శ్రీనివాసరావు సీనియర్ మేనేజర్ రామకృష్ణ డిజిఎం రాములు అన్నారు. మంగళవారం తుమ్మలపల్లి6 ఎస్ఎంఎస్ క్వార్టర్స్ లో రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎంఎస్ కంపెనీ మాజీ చైర్మన్ అభయ్ సన్ చీటీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఎస్ఎంఎస్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఖలీల్ సౌదాగర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో సుమారు వందమంది కార్మికులు రక్తదానం చేశారు. రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలు కాపాడినట్లు అవుతుందన్నారు రక్తదానంపై ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దన్నారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల మన ఆరోగ్యంతో పాటు ఇతరుల ప్రాణాలు కాపాడినట్లు అవుతుందన్నారు అందువల్ల ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ కుమార్ అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సుడి గుండంలో వేంపల్లి గ్రామ పంచాయతి

### సమస్యలపై డిప్యూటీ సీఎంకు లేఖ రాసిన తులసిరెడ్డి

**వేంపల్లి : ఏప్రిల్ 29 (ప్రభాత వార్త):**



మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గం లో వున్న వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సమస్యల సుడి గుండంలో కొట్టుమిట్టాడుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు లేఖ రాశారు. దాదాపు 60 వేల జనాభా వున్న వేంపల్లి లో పారిశుధ్యం పడకేసిందని, మురికి కూపం లా తయారయిందని అన్నారు. గత మార్చి నెల 5 వ తేదీన అక్రమాలు జరిగాయని ఈవో ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈవోఆర్డి ని బదిలీ చేసింది. అప్పటి నుండి ఈవో, ఈవోఆర్డి లు లేక పారిశుధ్యం అధ్వానంగా మారిందన్నారు. అవినీతి ఆరోపణలు, రాజకీయ జోక్యం తో భయపడి ఇక్కడికి ఎవ్వరూ రావడం లేదని తెలిపారు. పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందికి 6 నెలలుగా జీతాలు లేవు. 60 మంది గ్రామ సచివాలయ సిబ్బందికి 2 నెలలుగా జీతాలు లేవు. మురికి నీటి కాలువలు చెత్త, చెదారం, ప్లాస్టిక్ సామాగ్రితో నిండిపోయాయి.

మురుగు నీరు రోడ్ల మీద ప్రవహిస్తూ వుంది. పందులు, కుక్కలు, ఆవులు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. మలేరియా, డెంగ్యూ, అతిసార, టైఫాయిడ్ తదితర వ్యాధులు విజృంభించి. భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోయాయి. రు1.40 కోట్లతో నిర్మించిన రైతు బజార్ పంచాయితీ రాజ్ ,మార్కెటింగ్ శాఖల మధ్య సమన్వయం లేక ప్రారంభానికి నోచుకోలేదు. సంపద కేంద్రం దరిద్ర కేంద్రంగా దర్శనమిస్తోంది. నియోజక వర్గ ఎమ్మెల్యే జగన్ కు ప్రతి పక్ష నాయకుని హోదా తప్ప నియోజకవర్గ సమస్యలు పట్టడం లేదు. స్థానిక అధికార కూటమి నాయకులు పట్టించుకోవడం లేదు. జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వుంది.

ఈ నేపథ్యంలో సంబంధిత పంచాయితీ రాజ్ శాఖ మంత్రి గా కనీసం మీరైనా దృష్టి సారించాలని , ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈవో, ఈవోఆర్డి లను నియమించాలని, సిబ్బందికి వేతనాలు వెంటనే చెల్లించాలని, పారి శుద్యం పై దృష్టి పెట్టాలని, త్రాగు నీటి సమస్యపై దృష్టి పెట్టాలని, రైతు బజార్ ను వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు లేఖ రాశారు.

## తూతూమంత్రంగా మున్సిపల్ సమావేశం

### :తీర్మానాలకే పరిమితం




**బద్వేలు, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త):**

నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికై నిర్వహించే సమావేశం మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సుద,మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలతో పాటు కౌన్సిలర్లు హాజరైనప్పటికీ ఈ సమావేశంలో ఎలాంటి సమస్యలు చర్చించకపోవడం గమనార్హం. ఇందులో భాగంగా కేవలం తీర్మాణాలు చదివి సంతకాలతో మమ అనిపించారు తప్ప ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న భూ ఆక్రమలు, వీధిలైట్లు, డ్రైనేజీ, రోడ్లు తదితర ప్రధాన సమస్యలను గాలికొదిలేశారు. ఇలా సమావేశాలు నిర్వహిస్తే ప్రజా సమస్యలు తీరి నట్లేనని పలువురు చర్చించుకుంటున్నారు.




